


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 14, మే 2025 | పేజీలు: 04


**దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

# ప్రజలందరి సంక్షేమమే ...

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం



మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ మే 13

మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల వేదికగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.





ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో



ఫోకస్ న్యూస్



# ప్రజలందరి సంక్షేమమే..

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)


ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.

ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు.



200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, సూపరింటెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## రాజీవ్ యువ వికాస ఎంపికకుసిబిల్ స్కోర్ అవగాహన లేని ప్రచారం : డిప్యూటీ సీఎం భట్టి

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ మే 13



యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ ఉపాసన పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఇల్లందు నియోజకవర్గంలోని పర్యటించిన ఆయన టేకులపల్లిలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు %ా%గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని వాటిని సరిదిద్దడానికి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి తాము కృషి చేస్తూనే యువతకు ఉద్యోగాలు కల్పిస్తూనే , రాజీవ్ వికాసం ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు %ా%ఈనెల 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీకి , 28 నాటికి శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి%ా% రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గ వల్ల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందని అన్నారు ..

ప్రభుత్వపరంగా 57 వేల ఉద్యోగాలు ఇచ్చాము, జాబ్ క్యాలెండర్ ని కూడా ప్రకటిస్తాం%ా% అయినా ఉద్యోగ అవకాశాలు రానీ నిరుద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా.. యువత స్వయం శక్తితో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టమని పేర్కొన్నారు ..సిబిల్ స్కోర్ సామాజిక మాధ్యమాల అవగాహన లేని ప్రచారం జరగడాన్ని భట్టి తప్పు పట్టారు

గత నాలుగేళ్లుగా ఎస్సీ ఇతర కార్పొరేషన్ల లోన్లు తీసుకునే వారికి కాకుండా కొత్తవారికి రుణాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు ..

ఇల్లందు మహబూబాబాద్ ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వినతుల మేరకు బయ్యారం ప్రాజెక్టు తులారం ప్రాజెక్టుపై సర్వే చేసి%ా% ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చేలా చిత్తశుద్ధితో చర్యలు చేపడతామన్నారు %ా% మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను పదేళ్లు పాలించిన బారాస%ా% ఉద్యోగాలు కానీ స్వయం ఉపాధి పొందేలా కానీ ఎటువంటి పథకాలు అమలు చేయలేదన్నారు

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు లో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్,మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య సింగరేణి సిఎండి బలరాం ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

### బాధిత కుటుంబాలకు పరామర్శ పెద్ద వంగర మండలాలతో పాటు పలు గ్రామాలలో ఆర్థిక సాయం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 13



అధర్య పడొద్దు అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దవంగర మండలాలతో పాటు రాయపర్తి, తొర్రూర్ , దేవరుప్పుల, కొడకండ్ల మండలా ల్లోని పలు గ్రామాలను సందర్శించారు ఇటీవల పలు కారణాలతో మృతి వారి చిత్రపటాలకు పూలమాలవేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో కాంగ్రెస్ కార్య కర్తలకు అండగా ఉంటుందని అన్నారు. కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని అధైర్య పడద్దని ధైర్నాన్ని నింపారు. అనంతరం మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయ కులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..




# మండల టిడిపి అధ్యక్షుడిగా బైన బిక్షపతి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 13



మండల టిడిపి పార్టీ అధ్యక్షుడిగా ఉప్పర గూడెం గ్రామానికి చెందిన బైన బిక్షపతి నాలుగోసారి ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. ఎన్నికల పరిశీలకులు బొక్క రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడి ఎన్నిక మంగళవారం పెద్ద వంగర మండల కేంద్రంలో చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిందన్నారు. డ్వాక్రా గ్రూపుల స్థాపన నుంచి ప్రతి రంగంలో మహిళలను అభివృద్ధి పరచిన ఘనత టీడీపీదేనని కొనియాడారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటేశ్వర్లు, తొర్రూరు మండల అధ్యక్షుడు బోగ భాస్కర్, మాజీ ఎంపీపీ సంగని శంకర్ రావు, నాయకులు బైన వినోద, గద్ద లింగయ్య, గద్దల కొమురయ్య, బందు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకొని రైతులకు సహకరించాలి



**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకొని లారీలను త్వరగా పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం రాజనగరం వరి కొనుగోలు కేంద్రాన్ని, చిట్యాల వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను దించుకొని వెంటనే తిరిగి పంపాలని మిల్లర్లను సూచించారు. సన్నరకంతో పాటు మరిత దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని మిల్లరును సూచించారు. వెంకటేశ్వర మిల్లులో ధాన్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. రాజనగరం వరి కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన వడ్లను కలెక్టర్ పరిశీలించారు. తేమశాతం వచ్చిన వెంటనే వడ్లు తూకం వేసి మిల్లుకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా నాయకుడు పద్మారెడ్డి ఇకలేరు

### నివాళులర్పించిన వివిధ పార్టీ నాయకులు, ప్రముఖులు.

నేటి ఫోకస్ న్యూస్, నాచారం :



బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా నాయకుడు అంపాల పద్మా రెడ్డి పార్థివదేహానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖులు నివాళు లర్పించారు. బుధవారం నాచారంలోని హెచ్ఎంటి కాలనీలో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్న పలువురు ప్రముఖులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, హాజరై పద్మా రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మల్లాపూర్ లోని స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు.

# రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖసిబ్బంది పాల్గొన్నారు.

# భూ వివాదంలో పరాయి వ్యక్తులు






**-వనపర్తిలో రెండు రోజులుగా అలంపూర్ పరిసర ప్రాంతవాసుల హల్ చల్**

**-రాయలసీమ తరహా దౌర్జన్యానికి దిగుతున్నారని స్థానికుల బెంబేలు**

**-వనపర్తిలో విష సంస్కృతికి బీజం పడుతోందని పలువురి ఆందోళన**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రశాంత వాతావరణానికి, సామరస్య పూర్వక ధోరణికి నిదర్శనంగా నిలిచిన వనపర్తిలో ఇటీవల రాయలసీమను తలపించే దౌర్జన్య విష సంస్కృతికి బీజం పడుతోంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఆరు ఎకరాల భూ వ్యవహారం భూమి వారసులు, ఓ రియాల్టర్ మధ్య అంతర్గత వివాదం తలెత్తుతూ వస్తోంది. ఈ క్రమంలో భూమి వారసులు, స్థానికులు ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వారి అనుచరుల మధ్య తీవ్రవాదోపవాదాలు చోటు చేసుకుంటున్న తరుణంలో స్థానికుల బలా బలహీనతలను అంచనా వేసిన రియల్ టర్ బెదిరింపులతో భయాందోళనకు గురి చేసే విష సంస్కృతికి తెరలేపారు. ఇందులో భాగంగానే రాయలసీమ పరివాహక ప్రాంతమైన అలంపూర్ నియోజకవర్గానికి చెందిన కొంతమంది వ్యక్తులను వనపర్తి భూ దందాలో రంగ ప్రవేశం చేయించారు. అక్కడి నుండి వచ్చిన ఆ వ్యక్తుల మాట తీరు, వ్యవహార శైలి, దూషణలు, రౌడీయిజాన్ని, గూండాగిరిని పెంచేలా ఉన్నాయని స్థానికులు తీవ్రభయాందోళనకు లోనవుతున్నారు. సమస్య ఏదైనా చట్టపరంగా, న్యాయపరంగా ఎవరికి అర్హత ఉంటే వారికి దక్కవచ్చు కానీ దౌర్జన్య స్వభావం కలిగిన వారు వనపర్తి లో రంగ ప్రవేశం చేసి బెదిరింపులకు దిగడం స్థానికులపై దాడి



చేసేలా వ్యవహరించడం సోమ, మంగళవారాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. వనపర్తి లో హేమా హేమీ రాజకీయ నాయకుల నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి వరకు తప్పుడు వ్యవహారాలకు, బెదిరింపులకు దూరంగానే ఉంటూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతూ వస్తున్నారు. కానీ కొందరు అవసరానికి అనుగుణంగా పార్టీలు మార్చే రియల్ ఎస్టేట్ బ్రోకర్లు స్థానికులను భయాందోళనకు గురి చేసేందుకు మునుముందు తాము అనుకున్న కబ్జాలపై ఎవ్వరూ ఎదురు తిరుగొద్దనే ఉద్దేశంతోనే దౌర్జన్య స్వభావం కలిగిన ముఠాలను వనపర్తిలో దింపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా న్యాయపరంగా దౌర్జన్య స్వభావం కలిగిన ముఠా మద్దతు తెలిపిన వ్యక్తులకే న్యాయపరంగా ధ్రువపత్రాల ఆధారంగా హక్కులు ఉన్నాయని తెలుస్తోంది. న్యాయపరంగా భూమిపై హక్కులు ఉన్నప్పుడు పోలీసుల సాయంతో భూమి స్వాధీనం చేసుకునేది పోయి దౌర్జన్య పద్ధతిలో రావడం వల్ల వనపర్తిలో విష సంస్కృతికి బీజం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టుతున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ 14 మే2025
ప్రతినిధి కొమిరె యాకయ్య

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్యను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని తెలియజేశారు. రైతులు

1)పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ

2)ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ

3) ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుంది

4)మీ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుంది




ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటు వంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయ బడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుంది కావున రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని తెలిపారు ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుంది ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి. అని కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ పత్రిక సమావేశంలో వెల్లడించారు.